## ఆత్మసంబంధమైన కట్టడపురాయి నెం. 123

# గొప్ప బహుమానము

## (The Great Reward)

ప్రకటన 22:12 "ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియచొప్పున ప్రతివాని కిచ్చుటకు సిద్ధపరచిన జీతము నా యొద్ద యున్నది.

బ్రదర్ బ్రెన్హామ్ తనకు కలిగిన ఒక ప్రత్యేక దర్శనమును గూర్చి చెప్పాడు : నేను అక్కడ పండుకొని ఆలోచించుచుండగా, సరిగ్గా మీరు నా స్వరమును విన్నట్లుగా, నేను ఒకదానిని విన్నాను, "ముందుకు త్రోసికొని వెళ్ళుచూ యుండుము", అని చెప్పుచున్నది. సరిగ్గా ఇక్కడయున్న దర్శనములవలె, అది అలాగునే వచ్చియున్నది. నీవు దానిని చెపుతావు, కాని దానిని నీవు చెప్పినట్లు నాకు తెలియదు. నీవు మాట్లాడు చున్నావు, మాట్లాడుచూనే యున్నావు. కాని నీవు మాట్లాడుచున్నావని నీకు తెలియదు. నేను ఒక దర్శనమును ఒకరిముందు చూపినపుడు, నేను ఏమి చెప్పియున్నానో నాకు తెలియదు. నేను దానిని తిరిగి తెలుసుకొనే ఒకే మార్గమేమనగా, టేపుయొద్దకు వెళ్ళి దానిని కనుగొనుటయే. నేను ఏమిచెప్పియున్నానో నాకు తెలియదు. ఏలయనగా నీవు ఎక్కడో ఎవరి జీవితములో నలుబది లేక ఏబది సంవత్సరములు క్రింద జరిగినవాటిలో, అదిగో వాటి ముందుండియున్నావు. నీకు తెలియదు; దానిని నీవు చెప్పినట్లు నీకు తెలియదు. మరియు నేనన్నాను. "నేను ముందుకు త్రోసుకొని వెళ్ళుచున్నాను". అన్నాడు. "గొప్ప బహుమానము అంతములో యున్నది". అన్నాడు, "ముందుకు సాగిపొమ్ము". ముందుకు సాగిపోతూ యుండుము". (హెబ్రీ 11:6) (1)

ప్రకటన 27, ..... జయించువానికి దేవుని పరదైసులో యున్న జీవ వృక్షఫలములు భుజింపును".

ఇది అన్నియుగములలోని జయించువారందరికి, భవిష్యత్తులోని బహుమానమై యున్నది, యుద్ధమునకు చివరి బూర ఊదబడినపుడు, మనయొక్క కవచము క్రింద పెట్టబడినపుడు, అప్పుడు మనము దేవుని యొక్క పరదైసులో విశ్రమిస్తాము. మరియు మన పాలు సదాకాలము జీవవృక్షముగా వుంటుంది. (2)

మొదటి సంఘకాలము ఎఫెసీ సంఘకాలము. క్రీ?ఈ? 55 నుండి 170 వరకు, పౌలు వర్తమానికుడైయున్నాడు (నక్షత్రము) “క్రియలు లేని ప్రేమ”, దేవుని యొక్క ఫిర్యాదుగా యున్నది.

ఈ యుగములో జయించువానికి బహుమానమేనగా, జీవవృక్షమై యున్నది. అది దేవుని యొక్క పరదైసు మధ్యలో యున్నది (ప్రకటన 2:7).

రెండవ యుగము స్మూర్నసంఘ యుగము, 170 నుండి 312 వరకు, ఐరేనియస్ ఆ దినముయొక్క వర్తమానికుడై యున్నాడు. మరియు ఫిర్యాదు శ్రమలు, మరియు హింసించ బడ్డ సంఘము. బహుమానము, “జీవకిరీటము”. (ప్రకటన 2:10).

మూడవ సంఘకాలము పెర్గము, ఆ సంఘమునకు పరిశుద్ధ మార్టిన్ వర్తమానికుడై యున్నాడు. సంఘయుగము 312 నుండి 606 వరకు, ఫిర్యాదు ఏమనగా, “తప్పుడు సిద్ధాంతము, సాతాను యొక్క అబద్ధము, రోమన్ కాథలిక్కుల మతాధికారి పాలన, మరియు సంఘమునకు మరియు ప్రభుత్వమునకు ఒక్కటిగా వివాహము..

బహుమానము, “దాచబడిన మన్నా, మరియు ఒక తెల్లరాయి, మరియు తెల్లని రాయిలో వ్రాయబడిన పేరు, దానిని పొందిన వానికి తప్ప ఏమనిషికి తెలియదు”. (ప్రకటన 2:17)

నాల్గవ సంఘకాలము తుయతైర, కొలంబా ఆ సంఘయుగపు దూత, వర్తమానికుడు; అది 606 నుండి 1520 వరకు, మరియు ఆ సంఘయుగము, చీకటి యుగములగుండా. కాథలిక్కు మతాధికారమోసము.

దూతకు బహుమానము, “జనముల మీద అధికారము, మరియు వేకువచుక్క. (ప్రకటన 2:26-28).

ఇప్పుడు, 5వ సంఘయుగము, సార్దీస్ సంఘయుగమైయున్నది. మరియు ఈ సంఘకాలమునకు వర్తమానికుడు మార్టిన్ లూథర్‌యై యున్నాడు. బాగా తెలియబడిన వాడై యున్నాడు. ఈ సంఘకాలము 1520 నుండి 1750 తో సమాప్తమైనది; దీనిని మనము “సంస్కరణ కాలము” అని పిలుస్తాము మరియు ఫిర్యాదు ఏమనగా, “జీవించుచున్నావన్న పేరు నీకు కలదు కానీ నీవు మృతుడవే”,

మరియు ఈ మిగిలిన చిన్నమందకు బహుమానమేమనగా తెల్లని వస్త్రము ధరించుట, మరియు వారి పేరు జీవగ్రంథములో నుండి తుడిచి పెట్టబడదు. (ప్రకటన 3:5) (3)

ఫిలదెల్ఫియా సంఘకాలము 1750 నుండి 1906 తో ముంగిచబడింది. ఈ యుగము, ఈ పట్టణము యొక్క భావము బట్టి, ఈ యుగము సహోదరప్రేమ యొక్క యుగముగా పిలువబడింది, ఫిలడెల్ఫియా అనగా భావము "సహోదర ప్రేమ", ఈ సంఘ కాలమునకు వర్తమానికుడు జాన్ వెస్లీ, (4)

మరియు జయించువానికి బహుమానము ఏమనగా: "జయించువానిని నా దేవుని ఆలయములో ఒక స్థంభముగా చేసెదను; అందులో నుండి వాడు ఇక మీదట ఎన్నటికిని వెలుపలికి పోడు. మరియు నా దేవుని పేరును, పరలోకములో నా దేవుని యొద్దనుండి దిగివచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును, నా క్రొత్త పేరును వానిమీద వ్రాసెదను".

లవొదకయలో జయించువానికి ఏమి వాగ్దానము చేయబడినదో గమనించండి. అది చివరి సంఘకాలము 1906 నుండి....? అక్కడ కొందరు జయించువారు ఉండబోవు చున్నారు. అక్కడ గమనించండి. ప్రతి సంఘకాలమును గుర్తుంచుకోండి, దానికి ముందుందువాడు, ఇతరులకు ప్రతిపాదించిన వాటన్నిటిని స్వతంత్రించుకొనును. ఇక్కడ గమనించండి. ఈ అధికారములన్నిటిని, ఈ క్రొత్త పేర్లను, వ్రాయబడిన సమస్తము, ఆయన వాగ్దానము చేసిన సమస్తమూ, దాచబడ మన్నా క్రింది వరకున్నది. ఈ చివరి సంఘకాలమును గమనించండి.

ప్రకటన 3-21-22, "నేను జయించి నా తండ్రితో కూడా ఆయన సింహాసన మందు కూర్చుండియున్న ప్రకారము, జయించువానిని నాతో కూడా నా సింహాసన మందు కూర్చొండ నిచ్చెదను. సంఘములతో ఆత్మచెప్పుచున్న మాట చెవిగలవాడు. వినునుగాక"..

జయించువారికి అక్కడ ఒక బహుమానమున్నది. లిల్లీ, ముందుకు నెట్టుకొని వెళ్ళుము. అది నీలో యున్నట్లైతే, బురదను సమస్తమును ప్రక్కనపెట్టి, పైకి నెట్టుకొనుము. అవునండి. "నా సింహాసనములో కూర్చొందుటకు".

ఆయన వాక్యము కొరకు క్రీస్తుతో మనము శ్రమపడినట్లైతే, మనము ఆయనతో ఏలుదము, ఏలయనగా ఆయన వాక్యమైయున్నాడు. గుర్తుంచుకోండి, మనము ఆయన కొరకు మరియు ఆయన వాక్యము కొరకు శ్రమపడినట్లైతే, ఆయన వాక్యములో, మనము ఆయనతో ఏలుదుము (రోమా 8:17).

మొన్నటిదినమున నేను ఒక పాత మొద్దును, దాని తొర్ర క్రిందగా దాటుచున్నాను. మరియు నేను ఈ మొద్దు మీదికి ఎగిరిదూకాను. బయటకు ఆదిచక్కగా కనబడుతుంది. ఒక పెద్ద నదీతీరమున యున్న మొద్దువలె కనబడినది. కాని నేను దానిమీదకు దూకినపుడు, ఓ దానిలోనుండి ఒకపెద్ద ముద్దపడి పోయినది. అది ఎంతో క్రుళ్ళిపోయి పాపములచేత అపరాధములచేత చనిపోయి యున్నారు (ఎఫెసీ 2:1–7), ఎంతదీర్ఘకాలమనగా, చివరకు వారు పుచ్చుపట్టియున్నారు. వారు ఏమాత్రము బరువును భరించలేరు. జయించుట అనగా భావము వారికి తెలియదు. అప్పుడు నేను ఈ ఆలోచనను గూర్చి తలంచుట ఆరంభించాను. జయించు, నీలో జీవమునుంచు. కానీ జీవము బయటకు వెళ్ళిపోయినపుడు, ఆ మొద్దును ఆ స్థితికి తెచ్చియున్నది. చూడండి? నీళ్ళుయున్న కొమ్మతో యున్నప్పటికంటే, ఎంతో దానిని అది దౌర్భాగ్యముగా చేసినది.

మరియు అప్పుడు, అక్కడ, ఒక క్రైస్తవుని తీసుకొన్నప్పుడు, అతడు ఒక క్రైస్తవుడిగా యుండవలసినవాడు, కాని దేవుని యొక్క జీవము అతనిలోనుండి వెళ్ళిపోనియ్యండి, క్రీస్తును సేవించుటలో ఆ సంతోషము, అలాటి సంఘములో జీవిస్తూ, అలాటిది వెళుతుండగా, దానిక్రింద జీవిస్తూనే అతడు, ఎంతో త్వరగా రెండుసార్లు క్రుళ్ళిపోతాడు.

కాబట్టి, మనము ఈ ఘడియ యొక్క వర్తమానమును వెంబడించుటకు ప్రయత్నించుచున్నారు, కనీసము ఈ వర్తమానములోని ఈ భాగము, మనము తప్పక ఎల్లప్పుడు క్రీస్తు యొక్క జీవములో ఎడతెగకుండా జీవించవలసియున్నది. చూడండి? ఏలయనగా, నీవు దానిని చేయకపోయినట్లైతే, వాటిని ఎరిగి నీచుట్టూ యుంచు కొన్నట్లైతే, నీవు ఈ కార్యములను తప్పకెరిగియుండి, వాటిని చేయక పోయినట్లైతే, బైబిలు చెప్పింది. "కాబట్టి మేలైనది చేయ నెరిగియు అలాగు చేయనివానికి పాపము కలుగును (యాకోబు 4:1–7), నీవు దేవుని యొక్క జీవమునుండి వేరైపోయినప్పుడు, అప్పుడు నీవు కుళ్ళిపోయి, పుచ్చుపట్టిపోతావు. కాబట్టి, నీలో

యున్న సమస్తముతో, క్రీస్తు జీవము నీలోయున్న సమస్తముతో, క్రీస్తు జీవము నీలో నిలిచియుండునట్లుగా, నీవు ఫలము ఫలించునట్లుగా పోరాడుము (రోమా 7:4-6), (5)

మీ సంఘములలో ఉజ్జీవములను కలిగియున్నప్పుడు, నీవు తిన్నగా వారి యొద్దకు వెళ్ళుము, చేయవలసినపని అదియే, కారణమేమనగా నీకు తెలియదు. ఒక పాపి వేదిక నొద్దకు వస్తాడు, మరియు అతనిని క్రీస్తునొద్దకు నడిపించుటకు నీవు ప్రభావితడవవుతావు, అది అవతలి గట్టున నీకు గొప్ప బహుమానముగా యుంటుంది. (6)

ఈ వర్తమానమును బోధించుట మీరు విన్నారు. పరిశుద్ధాత్ముడు, గొప్ప సంగతులను వివేచించి, అద్భుతములను చేయుట మీరు చూస్తారు. నీవు ప్రార్ధన చేస్తావు, మరియు అది ఎన్నడూ సంభవించదు. అయినా ముందుకు వెళ్ళు, నీ బహుమానము అంతములో వస్తుంది! (ప్రకటన 2:10). అది అక్కడ తిన్నగా శ్రేష్టమైనదిగా యుండదా? అవును, చూడండి, యేసుకు ఒక సేవచేయండి. అదే అంత్యకాల వర్తమానము. ఆయన ఒక వధువును కలిగి యున్నాడు. దేవుడు గుణశీలము కొరకు ఎదురుచూస్తున్నాడు. (7)

ప్రవక్తయైన ఏలియా వైపు చూడండి. అతడు పైకి ఎక్కి ఆకాశము నుండి అగ్నిని పిలిచియున్నాడు (1. రాజులు 15:25-39), మొదటి దినమున ఆకాశము నుండి వర్షమును పిలిచియున్నాడుబీ మరియు ఆకాశములను మూసివేసి అదంతా చేశాడు. (యాకోబు 5:17-18).

తరువాత ప్రేరేపణ ఆయనను విడిచిపెట్టినప్పుడు, అతడు అరణ్యములోనికి వెళ్ళి, చనిపోవాలనుకొన్నాడు. నలుబది దినముల తరువాత దేవుడు అతనిని కనుగొన్నాడు. తిరిగి గుహలోనికి లాగారు (1 రాజులు 19:1-13).

ప్రవక్తయైన యోనావైపు చూడండి. అతని వర్తమానమును ఇచ్చిన తరువాత, పైకి వెళ్ళి కొండమీద కూర్చొని అతనిని చనిపోనిమ్మని దేవునిని అడిగాడు. “నీ సేవకుని సమాదానముతో వెళ్ళనిమ్ము”. (యోనా 4:1-4)

ప్రజలు దానిని గ్రహించలేదు. లేదు, లేదు, నీకు అర్ధముకాదు. నేను కాని లేక ఇతర మనుషులు గాని దానిని వివరించలేదు. నీవు దేవునిని వివరించలేవు.

దేవుడు. శాస్త్రీయ పరిశోధన ద్వారా తెలియబడడు. దేవుడు విశ్వాసము ద్వారా తెలియబడతాడు. మనము ఆయనను నమ్ముతాము. నీవు ఎలా వివరించగలవు? అలాగైతే, అది ఇక ఎంతమాత్రము విశ్వాసము ఎలా అవుతుంది. విశ్వాసము ద్వారా మనము దేవునిని తెలుసుకొంటాము.

(హెబ్రీ 11:6)

వర్తమానమును తెచ్చుటకు ప్రయత్నించుటలోని ప్రయాస, చింత, శ్రమ ఎడతెగని కష్టము, సంఘము ఎన్నడునూ గుర్తించలేదు. ఆయన చేస్తాడు. నా బహుమానము ప్రజ యొద్ద నుండి రాదు (కొలస్సీ 3:23-24), (8)

కారణము మీరు ప్రేమించేవారిని ప్రేమించి, ఒకరితో ఒకరు కరచాలనము చేస్తే, ప్రభువులోని ప్రియమైన వారముగా, అది మంచిదే, అయితే ప్రేమించలేనివారిని కూడా మీరు ప్రేమించగలరా? (మత్తయి 5:43-48) నిన్ను ప్రేమించనివారిని నీవు ప్రేమించినప్పుడు, అది నీలోని క్రీస్తు ఆత్మయై యున్నది. అప్పుడు నీవు దేవుని యొక్క బహుమానమును కలిగియున్నావు. కాని, ఇప్పుడు, నీవు దానిని ఒక విధివలె చేసినట్లైతే, అప్పుడు నీవు రెండవ చక్రముపైనే యున్నావు. కాని నిజముగా నీవు నీయొక్క హృదయములో నీవు అతనిని ప్రేమించినప్పుడు, అప్పుడు నీవు ఆలోచనాపరుని వడపోత సాధనము ద్వారా శ్వాస పీల్చుచున్నావు. మరియు అది ఒక పరిశుద్ధ మనిషి యొక్క రుచిని తృప్తిపరుస్తుంది. ఏమి సంభవించినప్పటికి లెక్క కాదు, నీవు ప్రతి ఒక్కరిని ప్రేమిస్తున్నావని అది నీ హృదయము నుండి నీకు తెలుసు (మార్కు 11:25-26). ఆయన ఆశ్చర్యకరుడుకాడా ? (9)

ప్రభువా, ఇక్కడయున్న మాలో అనేకమంది, మేము చిన్నపిల్లలుగా యున్నప్పటి నుండి, నిన్ను సేవించుటకు మా శాయశక్తులా ప్రయత్నించాము, ప్రభువా, నేను ప్రతి వాగ్దానమును చూచునట్లుగా నా కన్నులను తెరువుము. దేవుడు వాగ్దానము చేసిన సమస్తమూ, అది అలాగుయై యున్నదని, నేను దానిని “ఆమెన్” తో గురుతులు పెట్టుదునుగాక. ప్రభువా, దానిని దయచేయుము.

ఇక్కడ యున్న నా సహోదరులను, సహోదరీలను దీవించుము. వీరిలో కొందరు, అక్కడ నిలబడియున్న వెంట్రుకలు నెరసిన స్త్రీ, వారు తమ భర్తలు

పొలములలో పనిచేయుచుండగా, వారు వారి భర్తలకు సేవచేసినవారై యున్నారు. మరియు దేవా, వారికి బహుమాన మివ్వండి, రక్తపు సముద్రములు గుండా పోరాడి ప్రయాణము చేసిన ఆ మనుషులు. (10)

ప్రభువు యొక్క రాకడ ఈ రోజు కావచ్చు. లేక రేపు కావచ్చు. అది బహుశ వచ్చే సంవత్సరము కావచ్చు. అది ఎప్పుడు యుంటుందో మాకు తెలియదు. అక్కడ ఒక సంగతి నిశ్చయము, అదేమనగా మధ్యాకాశములలోని పెండ్లివిందులో నీవు మమ్ములను కలసుకొంటానని వాగ్దానము చేశావు, మరియు ఆ రాజు బయటకు వచ్చి, మా కన్నుల నుండి కన్నీటినంతటిని తుడిచివేసి, ఇలా అంటాడు, "భయపడ వద్దు; అది ఇప్పుడు అంతా సమాప్తమైనది. జగత్తుపునాదికి ముందే సిద్ధపర్చిన నీ యజమానుని సంతోషములో ప్రవేశించుము, యేసు క్రీస్తులో ఇప్పుడే మనము దేవుని యొక్క కుమారులమైయున్నాము, ప్రభువా దీనిని దయచేయుము (ప్రకటన 21:4-6; మత్తయి 25:21) (11) యోబు ఎన్నో వందల సంవత్సరములకు ముందే, ఆ చివరి వ్యక్తీకరణను చూసెను.

అయితే, ఒక ప్రవక్తయై యున్నందున, దేవుని యొక్క రాబోవుచున్న వ్యక్తీకరణను చూసెను. అతడు క్రిందకు చూసి విత్తనములు పునరుత్థానము చెందుటను చూసెను. అతడు చెట్లు పునరుత్థానము చెందుటను చూసెను (యోబు 14:1-10) అది దానియొక్క కాలమును సేవించిన తరువాత సూర్యుడు పునరుద్ధరించబడుటను అతడు చూసెను, మరియు తిరిగి లేపబడెను; పుష్పములు పనిచేసినవి, చనిపోయి, మరొక సమాధి కార్యమునకు తిరిగి లేపబడి నవి. దాని పనిని నిర్వర్తించిన సమస్తమూ. అప్పుడు అతడు, ఆ నీతిమంతుని రాకడను చూసి బిగ్గరగా అరచెను. "నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును" (యోబు 19:25-27). "నా శరీరము నిరక్షణతో విశ్రమించును అని దావీదు చెప్పెను" (కీర్తన 16:9,10) "ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు. నీ పరిశుద్ధుని కుళ్ళు పట్టనీయవు".

దేవుడు ఏమి చేయబోవుచున్నాడో ఆ పరిపూర్ణమైన వ్యక్తీకరణను, ఆ దినమును అతడు చూసెను, మరణము మనిషికి ఆ దారియొక్క అంతము కాదని తెలియపరచుటకు, ఇది అంతయూ కాదు, ఇది ప్రారంభమైయున్నది. ఇది దఃఖము యొక్క ముగింపై యున్నది. ఇది తీర్మాన కాలముయొక్క ముగింపై యున్నది.

అయితే ఇది సంతోషమునకు మరియు బహుమానమునకు ఆరంభకాలమైయున్నది. ఇది ప్రతిదానియొక్క అంతము కాదు, ఇది అమర్త్యమైన దానిని తెచ్చుటకు మర్త్యమైన కార్యములకు ఇది అంతమై యున్నది. (2 006 4:16, 18) (12)

సంఘము యొక్క ప్రతి అవసరత కొరకు మనము ప్రార్థన చేద్దాము. మనము మన ప్రియమైన సంఘకాపరి కొరకు ప్రార్ధన చేద్దాము. ఓ, దేవా, నమ్మకమైన దాసుడు, ఎన్నడూ అలసిపోనివాడు ఎల్లప్పుడు వెలుగుటకు సిద్ధపడువాడు ఈ దినమున అతని హృదయముతో మాట్లాడుము మరియు ఆ నమ్మకమైన కాపదులకు ఒక గొప్ప బహుమానము. ఎదురుచూచు చున్నదని ఆ నమ్మకమైన కాపరులు ఎరుగనిమ్ము విమోచించబడిన వారందరితో అదిగో ఆవలిగట్టున వారు ప్రోగు చేయబడినపుడు ఇతర సంఘకాపరులను దీవించుము. మరియు మిషనరీలను క్రీస్తు శరీరములోని సభ్యులను ప్రతిచోట దీవించుము. (13)

ఈ వేదిక మీద వాక్యము మాట్లాడుటకు నిలబడియుండగా ఈ రోజున నేను ఎలా భావించుచున్నానో అక్కడ మనుషులు కూర్చునియుండుట ఆలోచిస్తూ వారేకాదు, మరియు ఇతరులు– నేను జన్మించకముందునుండే వారు సువార్తను బోధించుచున్నారు. మరియు ఈ రోజు ఇక్కడ నేను నిలబడియున్నాను. సోదరులారా! మీకు నమస్కరించుటకు దీనిని మీకు చెప్పగోరుచుచున్నాను. నేనేమి తేగోరుచున్నానో దానికొరకు మీరు మార్గము సిద్ధపర్చారు. అది ఖచ్చితంగా సత్యం. దేవా ఆ మనుషులను దీవించమని నా యదార్ధమైన ప్రార్ధనయై యున్నది.

అవును, వారు ఒక వీధి మూలన నిలబడి గిటారు వాయించుచుండగా వారి మీదకు క్రుళ్ళిపోయిన కోడిగుడ్లు విసిరివేసిరి, మరియు అలాటి కార్యములు జరిగినవి. అక్కడ వారు బాటవేసిన రాజమార్గంపై నేను పరిగెత్తుచూ నేను దానిగుండా వచ్చి ఒక ఆడిటోరియం లో ప్రవేశించుచున్నాను. అది సత్యము. దేవునికి ప్రతి కదలిక తెలుసు. ప్రతి పల్లమూ ఆయనకి తెలుసు. ఒక దినమున అక్కడ నీకు ఒక గొప్ప బహుమానము వుంటుందని నాకు నిశ్చయత వుంది. (14)

ఓ సమయము అక్కడ రాబోవుచున్నది. దానిని తెలుసుకొనుటకు మనము సంతోషించుచున్నాము. అదేమనగా ఈ లోక రాజ్యములన్నియూ మన ప్రభువునవి మరియు మన క్రీస్తువి అవుతాయి. (ప్రకటన 11:15).

మనము ఒక వెయ్యి సంవత్సరములు ఈ భూమిమీద ఆయనతో రాజ్యము ఏలతాము. (ప్రకటన 20:4,6). మనము ఆ సమయము కొరకు ముందుకు ఎదురుచూచు చున్నాము. మరియు మనుష్యులు వారియొక్క శోధనగూర్చి మాట్లాడు చుండగా, సాతానుడు ఎలా మన ప్రభువును ఒక్క క్షణములో ఆ పర్వతశిఖరము మీదకు తీసుకుని వెళ్ళి ఒక్క క్షణకాలంలో ఈ లోకములోని రాజ్యములన్నిటిని మరియు ప్రభుత్వములన్నిటి ఆయనకు చూపించి (మత్తయి 4:8, 10), మరియు వాటిని ఆయనకు ఇవ్వగోరెను. అయితే ఆయన వాటిని తిన్నగా నిరాకరించెను. ఏలయనగా ఒకదినమున ఆయన వాటికి వారసుడు అవుతాడని ఆయన ఎరిగి యుండెను, ఇప్పుడు తాత్కాలికముగా జరుగుచున్న విషయములను గూర్చి మనము ఎక్కువగా చూడరాదు. అయితే అక్కడ బహుమానములు ఇవ్వబడు మార్గముల యొక్క అంతమును మనము చూడాలి. (1 కొరింథీ 3:11, 15)

రూతు యొక్క 3 దశలు అక్కడ వున్నవి. రూతు తీర్మానము చేయుట; తిరిగి జన్మభూమికి వెళ్ళిపోవుటయా లేక లేదా (సరిగ్గా సంఘమువలె) రూతు, పనిచేయు చున్నది. ఆమె పరిగ ఏరుకొనుటకు వెళ్ళియున్నది. రూతు విశ్రమించు చున్నది; అదే ఇప్పుడు రూతు చేయుచున్నది (సంఘము) ఇప్పుడు రూతు బహుమానము పొంది యున్నది; ఇప్పుడు సంభవించబోయే తరువాతి కాలము అదే (సంఘము యొక్క బహుమానము). (దూతు 4వ అధ్యాయము) (16)

రూతు విశ్రమించుచున్నప్పుడు, అది సంఘము దేవుని యొక్క వాగ్దానములో విశ్రమించుటయై యున్నది! ఇప్పుడు మన రక్షణకు మనము బయాణాను కలిగి యున్నాము (ఎఫెసీ 1:16, 14). మనము అచ్చటకి వెళ్ళుచున్నామా లేక లేదా అనే చింత మనకు లేదు, మనము. వెళ్ళుచున్నాము. అది సత్యము. దేవుడు అరీతిగా చెప్పియున్నాడు! దేవుడు దానిని వాగ్దానము చేసియున్నాడు. మరియు మనము బయాణాను కలిగియున్నాము, అది స్వీకరించబడి యున్నది. క్రీస్తు మనలను అంగీకరించి యున్నాడు. (2 కొరింథీ 1:21, 22). ఇప్పుడు దానినుండి మనము చేయవలసినదంతా కేవలము ఆయన తీసుకొని వెళ్ళువరకు కనిపెట్టుటయే... ఆ క్రింద ఆయన రక్తసంబంధియైన విమోచకుని పనిని చేయుచున్నాడు. ఇప్పుడే ఆ బయాణాను కలిగినవారమై ఆయన తిరిగివచ్చు సమయము కొరకు కనిపెట్టు చున్నాము.

రూతు విషయంలో తరువాత సంగతి, రూతకు బహుమానం ఇవ్వబడి యున్నది. అదే సంఘము చేసియున్నది. అది లూథరన్ క్రింద నీతీకరణములో ప్రవేశించినది. తరువాత అది వెస్లీ క్రింద శుద్ధీకరణములో ప్రవేశించినది. ఈ చివరి దినములలో పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మములోనికి వెళ్ళియున్నది. మరియు ఇప్పుడు మన స్వాస్థ్యము యొక్క బయానాతో విశ్రమిస్తూ, ఏదో మనకు సంభవించి యున్నదని ఎరిగియున్నాము, మనము మరణములో నుండి జీవములోనికి దాటి యున్నాము (యోహాను 5:24), మరియు కనిపెట్టుచూ. ప్రకృతితో మూలుగుచున్నాము, ఏలయనగా ఆ సమయములో మనము ఒక అమర్త్యమైన జీవమును పొందుకుంటాము. (రోమా 8:22, 23), ఒక అమర్త్యమైన సంపూర్ణత; మన దేహములు విమోచించబడతాయి, సమస్తము విమోచించబడుతుంది. ఆ ద్వారము నుండి ఆయన తిరిగి వచ్చుటకు మనము ఎదురుచూచుచున్నాము. ఆమెన్!

తరువాత ఏమిటి? రూతు బహుమానము పొందియున్నాది. అప్పుడే మనము బహుమానము పొందాతాము. అదే ఈ ఏడు ముద్రలతో ముద్రించబడిన గ్రంథము మనకు తెరవబడబోవుచున్నది (ప్రకటన 10వ అధ్యాయము) ఈ కార్యములు ఏమిటి? అవి మర్మములు అయి యున్నవి. (మత్తయి 3:10, 17) అవి వాక్యములో వ్రాయబడలేదు. అవి. పరిశుద్ధాత్మ ద్వారా బయలు పరచబడవలసియున్నది; మీరు గమనించినట్లైతే, నిజానికి, అవి లేఖనములన్నింటి గుండా క్రిందకు బయలు పరచబడి యున్నవి. అయితే అవి ప్రజల నుండి దాచబడియున్నవి. (మత్తయి 11:25, 27) (17)

రూతు బహుమానము పొందియున్నది. ఇప్పుడు, వారేమి చేవారు? వారు వివాహము చేసుకున్నారు. మరియు దానిగుండా ఈ గొప్ప కార్యము వచ్చియున్నది. రూతు బహుమానము పొంది క్రీస్తును – బోయాజును భర్తగా పొందియున్నది. అదే సంఘమునకు ఇవ్వబడిన బహుమానము.... ప్రభువు యొక్క రాకడ వచ్చినపుడు ఆ ప్రకాశమైన మేఘములేని ఉదయము...మనము విశ్రమించుచున్నాము. ఇప్పుడు కనిపెట్టు చున్నాము, అది తప్పక వస్తుంది. ఎందుచేత, అది విమోచంచబడుతుంది. (18)

బ్రెన్హామ్ సోదరునికి వేయబడిన ప్రశ్న: మత్తయి 10:41ను దయచేసి వివరించండి. ప్రవక్త యొక్క బహుమానమేమనగా ఏమిటో నేను తెలుసుకొనగోరు చున్నాను.

మంచిది, ఇప్పుడు, "యేసు అన్నాడు ప్రవక్తయని, ప్రవక్త పేరున ఒకరిని చేర్చుకొను వాడు, ప్రవక్త యొక్క బహుమానమును పొందును". ప్రవక్త యొక్క బహుమానమనగా ప్రకవక్తతో ఒక స్నేహితుడైయున్నాడు. నీతిమంతుడని నీతిమంతుని పేరున చేర్చుకొనువాడు నీతిమంతుని బహుమానము పొందుకొనుము, అది నిజమేనా? ప్రవక్త యొక్క బహుమానమనగా ఏమిటో వారు తెలుసుకొన గోరినట్లైతే అది ప్రవక్తకు ఒక స్నేహితుడిగా వుండుటయే. చూడండీ? అదే బహుమానము. అతడు నీయొక్క స్నేహితుడై యున్నాడు. మత్తయి 10:40, 42)

షునేమీయురాలు వలె అది కొన్నిసార్లు చేతి మీదగా వస్తుంది. చూడండి. అది ఆమెకు చేసినది. (2రాజులు 4:8,17) చూడండి. దేవుని సేవకులను గమనించండి! (19)

నీ హెబ్రీ ద్వారా ఫ్రెంచ్ భాషలో 1961వ సంవత్సరములో ఫిబ్రవరి 11వ తారీఖున ఫుల్ గోస్ఫల్ బిజినెస్ మెన్స్ బ్రేక్ఫాస్ట్, డానీ హెబ్రీ ద్వారా బ్రదర్ బ్రెన్హామ్ పై ఇవ్వబడిన ప్రవచనం యొక్క నిజమైన అనువాదము. ఇప్పుడు అది ఏమిటో ఇక్కడ చెప్పియున్నది.

"నీవు ఇరుకు మార్గమును ఎన్నుకున్న కారణమున అది కఠినమైన మార్గము, నీవు నీ యొక్క సొంత ఎన్నికను చేసికున్నావు. ఖచ్చితమైన సరియైన మార్గమును నీవు తీసుకుని యున్నావు. సరియైన తీర్మానము మరియు అది నా మార్గమై యున్నది. క్రింద గీత గీయబడి యున్నది; "నామార్గము", పరిశుద్ధాత్ముడు తిరిగి మాట్లాడు చున్నాడు. ఈ క్షణికమైన తీర్మానమును బట్టి పరలోకములో ఎక్కువ భాగము నీ కొరకు ఎదురుచూస్తున్నది. ఎలాటి మహిమకరమైన తీర్మానము నీవు చేసియున్నావు! అది దానికై అది దైవిక ప్రేమతో అద్భుతమైన విజయమును తయారు చేసి నెరవేర్చుచున్నది.

ఇప్పుడు, "దైవిక ప్రేమతో"....అది పరిశుద్ధాత్మ కానియెడల అది ఎలా దైవిక ప్రేమ అవుతుంది? పరిశుద్ధాత్మయే దైవికి ప్రేమయై యున్నది. (రోమా 5:5; రోమా 15:30 (20)

Reference:
[1] "From That Time" (60-0716), par E-88-89
[2] "Ephesian Church Age" CAB. pg. 97.
[3] "The Sardisean Chruch Age" (60-1209), par. 24-28.
[4] "Philadelphian Church" CAB. pg. 288.
[5] "How Can Overcome" (63-0825M), par. 155-159.
[6] "The Rejected King", (60 0515M), par. 26.
[7] "The End Time Evangelism" (62-0603), par 213.
[8] "The Voice of The Sign" (64-0321E), par. 289-292.
[9] "A Thinking Man's Filter (65-0822E), par. 198.
[10] "Paradox", (64-02068) par. 272-274.
[11] The Unchangeable Word of God" (60-0724), par. E-24.
[12] "Expressions" (62-0313), par 43-46.
[13] "Joseph Meeting His Brethren" (56-1230), E-68.
[14] "Jehova Jireh (57-0326), par E-18.
[15] The World Is Falling Apart" (63-0412M), par. 14.
[16] "Revelation Chapter 5 part 1, Bruised Serpent" (61-0611), par 155.
[17] "Revelation Chapter 5 part 2" (61-0618), par. 116-118.
[18] "The Kinsman Redeemer" (60-1002), par. 193.
[19] "Questions & Answers" (64-0823E), Q-No. 321, COD pg. 220
[20] "Standing In The Gap" (53-0623M), par. 90-91.

Spiritual Building-Stone No. 32 (New 2015) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodeo/aiti, Frien densor. 39, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, read- ing material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin -521 230. Cell: 96033 51718